# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 25 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు పటిష్ట రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ భూ భారతి చట్టంతో దాదాపు 90శాతం సమస్యలు తహశిల్దార్ వద్ద పరిష్కారమవుతాయని, లేదంటే ఆర్డీవోకు, కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. సదస్సుకు వచ్చిన రైతులు తమ సందేహాలను అడుగగా వాటిని కలెక్టర నిశితంగా వివరించి నివృత్తి చేశారు. కలెక్టర్ మండల కేంద్ర పరిధిలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరాం, డీఏవో రామారావు నాయక్, తహశిల్దార్ ప్రకాశ్‌రావు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, దాస్యం విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

### భూభారతి చట్టంతో భూ సమస్యలకు

# పరిష్కారం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/కమలాపూర్ :** భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు చట్టంలోని అంశాలను తెలియజేయాలన్నారు. చాలావరకు పొజిషన్, విస్తీర్ణం, ఇలాంటి భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు సర్వే స్కెచ్ అంశం కొత్త చట్టంలో ఉందన్నారు. భూ సమస్యలు, రికార్డుల్లో తప్పులను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డిఓ విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విరాసత్ అనేది తరువాయి 2లో

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తూర్పు డివిజన్ గోదావరి పరివాహక ప్రాంతాల్లో భానుడు భగభగ మండుతున్నాడు. సూర్య ప్రతాపంతో జిల్లాలో నిప్పుల కొలిమిలా మారి ఎండలు దంచి కొడుతున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతాల్లో అత్యధికంగా 43 డిగ్రీలకు చేరుకుని అగ్నిగుండంలా మారింది. దంచి కొడుతున్న ఎండల వేడిమి తట్టుకోలేక జనాలు బెంబేలెత్తుతున్నారు. మండుటెండల ధాటికి ఉదయం పది దాటిందంటే జనాలు ఇళ్ళ నుండి బయటకు వెళ్ళేందుకు జంకుతున్నారు. ఉష్ణోగ్రత తీవ్రత రోజు రోజుకు పెరుగుతుండటంతో జనాలు ఉక్కపోత భరించలేక పొద్దస్తమానం కూలర్లు, ఏసీలు, ఫ్యాన్ లకే పరిమితం అవుతున్నారు. దీనితో విద్యుత్ వినియోగం భారీగా పెరిగి కరెంట్ బిల్లులు తడిసి మోపడవుతున్నాయి. దంచికొడుతున్న ఎండల తీవ్రతకు రోడ్లు,వీధులన్ని జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణాతో పాటు పలు జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. మే నెల రెండవ వారంలో ఉండాల్సిన ఎండల తీవ్రత ఎప్రిల్ నెలలోనే కొనసాగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### ఎండల తీవ్రత నుండి తగు జాగ్రత్తలు పాటించాలి

మండుటెండల దృష్ట్యా వడదెబ్బ సోకకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.అధిక ఉష్ణోగ్రతల కారణంగా అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రాకుండా ఉండాలని, తప్పనిసరిగా వెళ్ళాల్సి వస్తే టోపీ, రుమాలు, టవల్ లాంటివి తలపైన వేసుకుని వెళ్ళాలని,అదే విధంగా తమ వెంట నీళ్ళ బాటిల్ తప్పనిసరిగా తీసుకెళ్ళాలని సూచించారు. ఎండల తీవ్రత సందర్భంగా జ్వరాలు, వాంతులు, విరోచనాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నీటిని అధికంగా తీసుకోవాలని, శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బ సోకకుండా చల్లని ప్రదేశంలో విశ్రాంతి తీసుకునేలా జాగ్రత్తలు పాటించాలని,వేసవిలో శీతల పానీయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా నీటి శాతం అధికంగా ఉండే కర్బూజ, దోస, కొబ్బరి బొండాలు, మజ్జిగ, నిమ్మరసం, పండ్లరసాలు తరుచుగా తీసుకొని అధిక ఉష్ణోగ్రతల నుండి రక్షణ పొందాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## భానుడు భగభగ..



## దొంగలను పట్టుకున్న నల్లబెల్లి పోలీసులు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** గొర్రెలు మేకలను దొంగలిస్తు బుధవారం పోలీసులకు పట్టుబడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ వడిచర్ల గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనలను తనిఖీ చేస్తున్న సందర్బంలో కారును పక్కకు ఆపి భయంతో పారి పోతున్న వ్యక్తులను పట్టుకోని విచారించడం జరిందన్నారు . పలువురి సమక్షంలో విచారించగా కొత్తకొండ వికాస్ ఘట్‌కేసర్ ,వరంగల్‌కు చెందిన బమ్మ తిరుపతి ఇద్దరు కలిసి గొర్రెలు ,మేకలు దొంగ తనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు . హన్మకొండ జిల్లాలోని ఆత్మకూర్ మండలం సీతారాంపురంలో రెండు మేకలు ,నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో రెండు మేకలు ,రెండు గొర్రెలు దొంగలించి అమ్ముకున్నట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు . పట్టుబడిన వ్యక్తులను నుండి టిఎస్ 30జె 5336 నంబరు గల మారుతి షిఫ్ట్ కారును 20 వేల నగదు స్వాదీనం చేసుకున్నట్లు నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ తెలుపుతు బమ్మ తిరుపతి పరారీలో ఉన్నారని పట్టుకున్న వికాస్ రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పి.ప్రభాకర్ ,కానిస్టేబుల్స్ పి.వేణు ,జి.శ్రవన్ తదితరులు పాల్గొన్నారు .



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండలంలోని దేశరాజు పల్లి గ్రామాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం నిర్వర్తిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా కలెక్టర్ తో పాటు జిల్లా మండల అధికారులు పరిశీలించారు. నిర్మాణం చేపట్టే లబ్ధిదారుల నుంచి కలెక్టర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, గ్రామ ఉప సర్పంచ్



మిట్టపల్లి సుభాష్, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. అంతకుముందు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# కోర్టు తీర్పునిచ్చినా పట్టించుకోని అధికార యంత్రాంగం

## భూభారతి చట్టం ద్వారా భూసమస్య పరిష్కరిస్తా తహసీల్దార్

**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో 1971,72 సంవత్సరకాలంనుండి ప్రభుత్వ భూమిని పోడుచేసుకొని జీవనాన్ని గడుపుతున క్రమంలో మాగ్రామంలోని ఓపట్వారికి పట్టాభూమికి ప్రక్కనే ప్రభుత్వ భూమిఉండడంతో ప్రభుత్వ భూమిని సైతం తనసోదరుడిపై ప్రభుత్వభూమిని అక్రమంగా పట్టాచేసుకొని మాతాతలు,మాతంండ్రుల నాటినుండి మేము వారసత్వంగా ప్రభుత్వ భూమికోసం నిరంతరం పోరాటాలు చేయడంతో మాపై అనేక అక్రమకేసులు పెట్టడం వలన మేము వారసత్వంగా కోర్టుల చుట్టూతిరుగుతూ ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురౌతున్నమాని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెల్లగా గతంలో ఓకలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి సర్వేచేసి ఇదిముమ్మాటికి ప్రభుత్వ భూమేనని తెలిపినా గతంలో ధర్మసాగర్, వేలేరు మండలాలలో గతంలో విధులునిర్వహించిన రెవెన్యూఅధికారులు పట్టించుకోక పోవడంతో భూఆక్రమణదారులు అక్రమంగా పట్టా చేయింకొని దర్జాగా పంటలు పండించుకోవడంతో ఇట్టిసమస్య రోజురోజుకు జఠిలమౌతున్నా మాబాధలు పట్టించుకోవడంలేదని గురువారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని ప్రభుత్వ భూమివద్ద గ్రామానికి చెందిన ధళితకుటుంబాలు భూకబ్జాదారుల నుండి ప్రభుత్వభూమిని కాపాడాలని నిరసన వ్యక్తం చేయగా సంఘటనా స్థలానికి మండలతహశీల్దార్ కోమి,ఎస్సై సురేష్ పోలీస్ బృందంచేరుకొని జరిగిన సమస్యను అడిగితెలుసుకున్నారు.ఈసందర్భంగా తహశీల్దార్ కోమి మాట్లాడుతూ భూరికార్డులను పరిశీలించి భూభారతి చట్టంద్వారా తగున్యాయం చేస్తానని తెలిపారు.అనంతరం ప్రభాకర్,స్వామి మాట్లాడుతూ ఎన్నోఏల్లుగా మాతాతలు,తండ్రుల నుండి ప్రభుత్వభూమిని రక్షించాలని ప్రభుత్వకార్యాలయాలు,కోర్టుల చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణలు చేస్తున్నామని మాసమస్యలు మన్నించి కోర్టు తీర్పు వచ్చినా అధికారయంత్రాంగం పట్టించుకోవడంలేదని ఆవేధనవ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకచొరవ చూపి తగున్యాయంచేయాలని కోరుతున్నారు.కార్యక్రమంలో బట్టు ప్రభాకర్,బట్టు స్వామి,బట్టుచిన్న కోటి,బట్టు కిష్టయ్య,కొమురయ్య,విజేందర్,సమ్మయ్య,యాదగిరి,ప్రమోద్ తదితరులుపాల్గొన్నారు.



## ప్రసాద్‌కు డాక్టరేట్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన కంచ ప్రసాద్ గురువారం కాకతీయ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డును ప్రకటించారు.



కంచ ప్రసాద్ న్యాయశాస్త్రంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం విద్యను పూర్తి చేసి న్యాయమూర్తిగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ ఇటీవల జగిత్యాల జిల్లా నుంచి సికింద్రాబాద్ 10వ అడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్‌గా బదిలీపై వెళ్లి పదవీ బాధ్యతలు స్వీకరించారు. న్యాయ శాస్త్ర విభాగంలో జువైనల్ జస్టిస్ సిస్టమ్ ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టూ ఫంక్షనింగ్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసెస్ సమర్పించినందుకు కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్‌కు డాక్టరేట్‌ను అందచేశారు. కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ డాక్టరేట్ ప్రకటించినందుకు 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్, డాక్టర్ కంచ ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయశాస్త్రంలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం విద్యను పూర్తి చేసి ఒక జడ్జిగా ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూనే న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశంపై రీసెర్చ్ చేసి గురువారం డాక్టరేట్ ప్రసాద్ మా 42వ డివిజన్ రంగాశాయిపేట వాస్తవ్యుడు కావడం మా అందరికీ గర్వకారణమని వారికి మరోసారి శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పెనలా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మండలం నుంచి నాయకులు, అభిమానులు జాతరలా తరలి వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, నాయకులు కనకయ్య, రాద, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి 2025 పై రైతులకు అవగాహన సదస్సును స్థానిక తహసిల్దార్ రమ్యశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ ఆర్డీవో రమాదేవి, హాజరై మొదటగా తెలంగాణ తల్లి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు. రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు అలాంటి తప్పులు జరగకుండా కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది. భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఆర్ఐలు ప్రీతి, ఇమాద్, ఏపీఎం ప్రవీణ్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఏఈవోలు శ్రీలత, మౌనిక, రమ్య, కాంగ్రెస్ నాయకులు పంచ మహేందర్, నసిరుద్దీన్, లింగం గౌడ్,వెంకటేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మా గౌడ్, సామల మహేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)



30 రోజుల్లో తహసిల్దార్ చేయాలని చట్టంలో ఉందన్నారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్ పై ఆర్డీవో, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల్లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పది రోజుల్లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తమ భూ సమస్యలను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు కలెక్టర్,అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పీఏ సీఎస్ ఛైర్మన్ సంపత్ రావు, పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై గుండేడు గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామ ప్రజలు అక్రమ క్వారీ నడుపుతున్నారని యజమాని మనోజ్ రెడ్డి చర్యలపై హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ.... గ్రామ దేవాలయాల కోసం రూ. 25 లక్షల సహాయాన్ని ఇవ్వాలని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి కేవలం రూ. 15 లక్షలకే పరిమితమయ్యాడు. క్వారీకి సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నడుపుతూ, ప్రజల జీవన శైలిని ప్రభాతం చేస్తున్నాడు. పర్యావరణానికి తీవ్ర హానీ జరుగుతుండగా, పంటలు, పశువులు, ప్రజల ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం చూపుతోందని కలెక్టర్ కి వినతి గా తెలిపారు. మనోజ్ రెడ్డి పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని, అక్రమంగా నడుస్తున్న క్వారీని తక్షణమే ఆపేయాలని గ్రామస్థులు కోరారు.

## ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రతిభ చాటిన కొండ వర్షిణి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా గోవిందరావుపేట మం డలం చల్వాయి గ్రామానికి చెందిన కొండ వర్షిణి ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచింది. వెంకటాపురంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతుం ది. నిరుపేద కుటుంబానికి చెందిన కొండ రమేష్, స్వప్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు ప్రథమ పుత్రిక వర్షిణి, ద్వితీయ పుత్రిక హర్ష శ్రీ, ఇద్దరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ వర్షిణి చిన్నప్పటి నుండి చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తుందని, చదువులోను, క్రీడల్లోను రాష్ట్ర స్థాయిలో కూడా సెలెక్ట్ కావడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. జూనియర్ కాలేజీలోని ప్రిన్సిపాల్ వందన, క్లాస్ టీచర్స్ సబ్జెక్ట్ టీచర్స్ స్టాఫ్ అందరు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్‌సి వర్గీకరణ కోసం తుడుందెబ్బ ఆవిర్భావం

## ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఎస్‌సి వర్గీకరణ కోసమే తుడుందెబ్బ ఆవిర్భావం అయినట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ అన్నారు. రాయినిగూడెం గ్రామంలో ఆదివాసీ తుడుం దెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ హాజరై మాట్లాడుతూ ఆదివాసీ తెగల్లో షెడ్యూల్ తెగల ఏబిసిడి వర్గీకరణ కోరుతూ 1996లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అమరులు దబ్బకట్ల నరసింహారావు ఆశయ సాధనలో షెడ్యూల్ తెగలల్లో ఏబిసిడి వర్గీకరణ జరగాలని గత 29 సంవత్సరాల నుండి ఆదివాసీ తుడుం దెబ్బ ఆవిర్భవించిందన్నారు. గత సంవత్సరం 2024 ఆగష్టు ఆకటవ తేదీన సుప్రీంకోర్టు ఎస్‌సి, ఎస్‌టిల్లో ఉప కులాలను అన్నిరంగాల్లో అభివృద్ధి కొరకు ఆయా రాష్ట్రాలు వర్గీకరించాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టి వర్గీకరణకు తుడుం దెబ్బ డిమాండ్‌లో కోరుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్‌టిలలో చిన్న తెగలు అభివృద్ధికి ఎస్‌సి వర్గీకరణ కమిషన్ నియమించాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన ఐటిడిఏ కేంద్రంగా ఆదివాసీ జేఏసి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి కార్యక్రమానికి ఈ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ ప్రజలు, కుల, ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు బుద్ధి జీవులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నేత దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ, తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్థన్, నాయకపోడ్ దెబ్బ దున్నత తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి గాలి సమ్మయ్య నాయకపోడ్, ఆదివాసీ పోరాటాల సీనియర్ నాయకులు తవిటి నారాయణ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, తుడుం దెబ్బ ములుగు జిల్లా కార్యదర్శి ఈగ జగ్గారావు, తుడుం దెబ్బ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు వజ్జరాజు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు కోట సంపత్, తుడుం దెబ్బ జిల్లా కమిటీ కార్యదర్శి చేరుకుల రమేష్, తుడుం దెబ్బ వ్యవస్థాపకులు దబ్బగట్ల నరసింగరావు, సోదరులు దబ్బగట్ల సాంబయ్య, గణేష్, వాసం రమేష్, పాయం నరేష్, వినీత్, లక్ష్మి , రజిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యం హాస్పటల్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ హాస్పటల్స్ యాజమాన్యంతో సమావేశం గురువారం నిర్వహించారు. ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యంతో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ నందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికేట్, ఫైర్ సర్టిఫికేట్ ఉండాలని లేనియెడల ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం హాస్పటల్స్‌పై చర్యలు తీసుకోబడుతాయన్నారు. నిబంధనలు పాటించని ప్రయివేట్ హాస్పటల్‌కు రూ.10వేల ఉండి రూ.5లక్షల వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పిసిపిఎన్‌డి ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని తెలిపారు. ఏవైతే ప్రయివేట్ హాస్పటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి నెల ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్‌లో చేసిన వైద్య సేవలను, హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తేదీ లోపల నమోదు చేయాలని ఎస్ఓ స్వరూప రాణి ప్రయివేట్ హాస్పటల్ యాజమాన్యానికి హెచ్ఎంఐఎస్ పోర్టల్ గురించి ట్రైనింగ్ ఇచ్చారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారణ అయినప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం, పోషణాధికారి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎస్ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్‌వైజర్ సురేష్ బాబు, డిఈఓ నిఖిల్, ప్రైవేట్ హాస్పటల్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

# ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యటకులపై దాడి చేసి చంపిన ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటురి రవి అన్నారు. పహల్గామ్ దాడిలో చనిపోయిన వారికి సంతాపసూచకంగా గురువారం నర్సంపేట కోర్టులో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలను ధరించి, కోర్టు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు షేక్ రహిముద్దిన్, పుట్టపాక రవి, కోశాధికారి దాస్యం రంగనాధ స్వామి, ఈసి మెంబర్ బొడ్డుపెల్లి అజయ్, న్యాయవాదులు గూళ్ళ ప్రభాకర్, సిలువేరు కిరణ్ కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, పొనుగోటి అజయ్, స్రవంతి, మంచిక రమేష్ న్యాయవాదుల క్లర్క్ అధ్యక్షుడు దుడేల సాంబయ్య తదితరులు ఉన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి నర్సంపేట ఐఎంఎ, జనవిజ్ఞాన వేదిక, సోషల్ థింకర్స్ ఫోరం, వరంగల్ రోడ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తు ర్యాలీ నిర్వహించి, మరణించిన వారికి ఘన నివాళులర్పించారు. ఐ ఎం ఏ నర్సంపేట అధ్యక్షులు వీఎం జ యుడు. నర్సంపేట మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్ర సాద్, వైద్యులు రవి కృష్ణ, రాజేష్, మనోజ్ లాల్, మో హన్, రాంచందర్, జనవిజ్ఞాన వేదిక సభ్యులు ఇంద్రసేనా రెడ్డి, పెండెం భాస్కర్, కూతురు వీరారెడ్డి, పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్ , జగన్ వీరభద్రరావు, సుధాకర్, భాస్కర్, ఒలిగే నర్సింగరావు, సుమంత్ తదితరులుపాల్గొన్నారు

# అరటి పండ్లు అమ్మే జయమ్మ ఇకలేరు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్, హై స్కూల్ సెంటర్లలో, గత నలభై ఐదు సంవత్సరాల నుండి అరటి పండ్లు వివిధ రకాల పండ్లు అమ్మే శోభన బోయిన జయమ్మ 65 సంవత్సరాలు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు దీంతో మండలంలోని 39 గ్రామ పంచాయతీల తో సహా, చెన్నారావుపేట, గూడూరు, కేసముద్రం, పర్వతగిరి, సంగెం, మండలాల ప్రజలకు సూపర్ సూపర్ చితురాలైన జయమ్మ మృతికి అన్ని వర్గాలు, అన్ని గ్రామాల ప్రజలు, నివాళ్లు అర్పించారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ నిరసన



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మహబూబాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్‌చందర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి ఉగ్రవాద దాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. మృతులకు రెండు నిముషాలు మౌనంపాటించి సంతాపం తెలిపారు. అనంతరం ప్రేమ్‌చందర్ మాట్లాడుతూ ఉగ్రవాద చర్యను ఖండిస్తూ పూర్తిగా కోర్టు విధులను బహిష్కరించి, ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ విచారం వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది చలపతిరావు మాట్లాడుతూ భారతదేశం ఒక జాతిగా ఉన్నతమైన విలువపై నిలబడి ఉందని, జాతి సమైక్యత, సౌభాతృత్వమే భారతదేశ ఆత్మ అని ఉగ్రవాదులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ దేశాన్ని వంచించలేరని అన్నారు. ఈ దాడి మానవత్వంపై జరిగిన దాడిగా అభివర్ణిస్తూ ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మట్లడుతూ ప్రశాంతంగా ఉన్నసుందర కాశ్మీర్‌లో అభివృద్ధిని జీర్ణించుకోలేని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు రక్తదాహంతో అమాయక టూరిస్టులపై కాల్పులు జరిపి మారణకాండను సృష్టిండం యావత్ ప్రపంచం ఖండిస్తోందన్నారు. కాశ్మీర్ వాసులు ముందుగా తాము భారతీయలమని, తర్వాతే కాశ్మీరీలమని అంటున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, జె.వెంకటేశ్వర్లు, చిలుకమూరి వెంకటేశ్వర్లు, కొంపెల్లి వెంకటయ్య, డి.వెంకటస్వామి, పుల్లూరు కృష్ణయ్య, గంధసిరి ఉప్పలయ్య, జివైగిరి, ఎన్. ప్రభాకర్‌రెడ్డి, దర్శనం రామకృష్ణ, సాహిత్య, మౌనిక, సునీత, హథు, హరిబాబు తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాంటిసోరి పాఠశాలలో ఘనంగా 10వ వార్షికోత్సవాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మాంటిసోరి పాఠశాలలో 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంభం రజిని పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. పిల్లల సాంస్కృతిక నృత్యాలు, పలు రకాల సంప్రదాయ, ఉత్తమ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ మాంటిసోరి విద్యా బోధన గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ పాఠశాల చైర్మన్ పది సంవత్సరాలుగా బాధ్యతలు స్వీకరించగా పదవ సంవత్సర వార్షికోత్సవం నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మా పాఠశాల యందు ఎన్నో ఉన్నత స్థాయిలకి ఎదిగిన ఆనాటి పిల్లలు ఇప్పటికీ మా పాఠశాలను సందర్శించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్‌గా ఎర్ర ఊర్మిళ, పాపిరెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో మౌలిక సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అంబేద్కర్ నగర్‌లో మౌలిక సమస్యలు పరిష్కరించాలి దళితరత్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నర్సంపేట తహసీల్దార్ రాజేష్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ 8 13 సర్వేనెంబర్ వరంగల్ రోడ్ నర్సంపేట టౌన్ అంబేద్కర్ నగర్ కాలనీలో కరెంటు ఏర్పాటు చేయాలని, ఇంటి నెంబర్లు, రోడ్డు, నీళ్ల సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి గుడిసె వాసుకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. ఏప్రిల్30న అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తి ఐదవ మహా ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిపిడిపిఎస్ జాతీయ వ్యవస్థాపక అందే రవి మాదిగ, ఎంఎస్పీపార్టీ రాష్ట్ర నాయకులు తడుగులవిజయ్ మాదిగ, డిబిడిపిఎస్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్ ,యాకుబ్, బాబు, సుధాకర్, రవళి, లావణ్య, కవిత,శ్రీకాంత్, తదితరలు పాల్గొన్నారు.

# చల్ల పూలమ్మకు నివాళి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా పనిచేసిన చల్లా చెన్నకేశవరెడ్డి మాతృమూర్తి చల్ల పూలమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తన బృందంతో చల్ల పూలమ్మకు నివాళులర్పించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సొంటి రెడ్డితో హాజరైన నెక్కొండ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మారం రాము, నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, కాలింగ్ సురేష్ టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, ఎదునూరు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ దేవరబోయిన వీరభద్రం గరికపాటి శ్రీనివాస్, తోట సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మెట్టు నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, ఇండ్ల రవి, చల్ల నందకిషోర్ రెడ్డిపాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర




**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి** :జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సౌజన్యతో సంగారెడ్డి కోర్టు ఆవరణలో తేది 09 06ఋ20—25 నుండి 14—06—2025 వరకు నెగోషియబుల్ ఇన్స్రుమెంట్ (చెక్కు బౌన్స్) కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోకదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర గురువారం బ్యాంకు అధికారులు ,చిట్ పండ్స్ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా జడ్జీ మాట్లాడుతూ రాజీ చేయదగ్గ బ్యాంక్ కేసులు తదితర కేసులలో ఇరువర్గాలు లోక్ ఆదాలత్ ద్వారా రాజీ కుదుర్చు కోవచ్చునన్నారు. క్షణికావేశంలో ఇరు వర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీ చేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు ప్రత్యేక లోక్ ఆదాలత్ నందు చెక్కు ,బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మేన్ జి. భవానిచంద్ర ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనాపూర్‌లో సాయిబాబ దేవాలయం వార్షికోత్సవం

మాజీ ఎంపిటిసి నీనా చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిది లోని ఘనపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ సాయిబాబా దేవాలయంలో పదవ వార్షికోత్సవాన్ని అంగరంగా వైభవంగా మాజీ ఎంపిటీసీ నీనా చంద్రశేఖర్‌రెడ్డి , సీనియర్‌నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంగారెడ్డి జిల్లా బిజేపి అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పటాన్ చెరు కో ఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఘనపూర్ మాజీ సర్పంచ్ కావ్య కాశిరెడ్డి ఇరువురు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఘనపూర్ గ్రామ నివాసి చంద్రశేఖర్ రెడ్డి ఆయన సతీమణి మాజీ ఎంపిటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి వారి సొంత నిధులతో సాయిబాబా మందిరాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ రోజుకు 10 సంవత్సరాల వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజల సమక్షంలో షరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలతో గానా భజానాలతో ఘనంగా పూజలు నిర్వహించారు. షరిడి సాయిబాబా అంటే ప్రతి ఒక్కరికి ఒక నమ్మకం కష్ట దుఃఖాలలో ఉన్నప్పుడు ఆదృష్టం కలిసి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు మనస్పూర్తిగా మొక్కేది ఒకే ఒక్కడు షిరిడి సాయిబాబా ఈ ఘనపూర్ గ్రామానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ధర్శించుకున్నారు. సుమారు 5 వేల మందికి అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకార్యాలు కలగకుండా చూశారు. చంద్రశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలకుప్రతి ఒక్కరికి షరిడి సాయిబాబా ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ సీనియర్ నాయకులు కాశిరెడ్డి, దుర్గయ్య, కృష్ణమూర్తి చారి, రాజు, గ్రామ పెద్దలు ,గ్రామ యువకులు రాజకీయ నాయకులు మహిళలు భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## సిమెంట్ విరాళంగా అందించిన బిర్లా ఏ1 అదానీ సంస్థ

**ప్రజాపక్షం / వేములవాడ :** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా ఏ1 సిమెంట్ సంస్థ అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో భాగమైన సందర్భంగా వారి యొక్క మొదటి సిమెంట్ లోడ్ సుమారు రెండు లక్షల విలువ గల సిమెంట్ బస్తాలను ఆ సంస్థకు చెందిన అధికారులు గురువారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణఅధికారి కే. వినోద్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే, కలెక్టర్



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి** :గురువారం మనూరు మండలం బోరంచ గ్రామంలోని నల్ల పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు కలెక్టర్ ఎమ్మెల్యేను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబందిత అదికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుక

**ప్రజాపక్షం/ముస్తాబాద్** : ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ జలజ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో 32వ వార్షికోత్సవ వేడుకలు ఘన ంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాసం, వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు మండలంలోని వివిధ పార్టీల నేతలు నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, ఉత్పల, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్** : పహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు పెద్దపల్లి ముస్లింల కొవ్వొత్తుల ద్వారా నివాళులర్పించారు. బుధవారం రాత్రి సాయంత్రం 7 గంటలకు జెండా చౌరస్తాలో కొవ్వొత్తుల ద్వారా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్రవాదం, హింసకు వ్యతిరేకంగా ఐక్య తను చాటడమే లక్ష్యంగా, భారతీయులంతా ఒకటేనని, ఇలాంటి దాడులను తాము తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మాజీ జనరల్ సెక్రటరీ ఎం.ఎ. హమీద్, జామియా మస్జిద్ కార్యదర్శి ముహమ్మద్ ఆరిఫుద్దీన్, కాంగ్రెస్ నేతలు సయ్యద్ మొయిజుద్దీన్ సజ్జాద్, డి. సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి ఫంక్షన్ హాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎ. హాదీ, బిఆర్ఎస్ నేత తబ్రేజ్ ఖాన్, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సయ్యద్ మతీనుద్దీన్, కోఆప్షన్స్ ఫహుంద్దీన్, జావేద్ ఇంజనీర్, మౌలానా ఇమ్రాన్ సూఫీ, మౌలానా లాయిఖుల్లా, ముస్లిం యూత్ సభ్యులు అబ్దుర్ రెహ్మాన్ షాకిర్, ఇలియాస్ గోహర్, రఫీద్దీన్, ఇమ్రాన్ అడ్వకేట్, ముజాహిద్ రజా, యాకూబ్ రజా, ముహమ్మద్ అఫ్జల్, మిర్జా మసూద్ బేగ్, అబ్దుల్ మన్నాన్, మంజర్ బేగ్, జమాఅత్ ఇస్లామీ హింద్ సభ్యులు ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## దాడి మృతుల కుటుంబాలకు కేంద్రం సాయం అందించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల** : పహాల్గంలోఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శోభారాణి గురువారం ఉగ్ర దాడి మృతులకు సంతాపం తెలియ జేయడంతో పాటు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాక్షారు.ఈ సంఘటనను ఖండిస్తున్నామని శోభారాణి తెలిపారు.

## ప్రతి వాహనానికి చలో వరంగల్ స్టీక్కర్ ఉండాలి

తన కారుకు స్టికర్ అంటించుకున్న ఎమ్మెల్యే చింతప్రభాకర్




**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:**సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రజతోత్సవ సభ ఛలో వరంగల్ కార్ స్టిక్కర్‌లను కార్యకర్తల వాహనాలకు అంటించారు. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వరంగల్ రజతోత్సవ సభకు వెళ్ళే ప్రతి వాహనానికి చలో వరంగల్ స్టీక్కర్ ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సభకు జనాలను తరిలించాలని సంబందిత కార్యకర్తలకు ఆదేశించారు. సభకు వెళ్లే వాహనాలు వాటి ఇంచార్జి లో పోన్ లో మాట్లాడారు. కార్యకర్తలతో పాటే అదే బస్సులో ఇంచార్జీలు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ల నర్సింలు, గోవర్ధన్ నాయక్ ,సాబేర్, మల్లేశం ,విఠల్ శ్రవణ్, విఠల్, జీవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు పరిశీలన



**ప్రజాపక్షం/కొండాపూర్** :మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ కొండాపూర్ ఎంపిడిఓ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. అర్హులైన అందరికి కొత్త రేషన్ కార్డులు త్వరలో వస్తాయని తహసీల్దార్ బి. అశోక్ దరఖాస్తుదారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, ఎంపిడిఓ, శ్రీనివాస్,తో పాటు పంచాయతీ కార్యదర్శి ఇందిర గ్రామస్తులున్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/కొండాపూర్:**కొండాపూర్ మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వివిధ పనుల పైన మండల కార్యాలయానికి వచ్చే ప్రజలకు వేసవి కాలం దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తహసీల్దార్ బి. అశోక్ తెలిపారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, కొండాపూర్ మాజీ ఎంపిటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహా రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 27న పుష్ప గ్రాండ్ కన్వెన్షన్‌లో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 27న జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జాబ్ మేళా ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపంచాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంత మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపిడిఒ, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గాఉంటారన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, జెన్‌కొసిఇ , డిపిఒ నారాయణరావు, డిఆర్‌డిఒ, జిల్లా వైద్యాధికారి , పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి,ఆర్‌టిఒ సంధాని,డిఇఒ,ఆర్‌డిఒ రవి, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** బిఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి పరామర్శించారు. ఇటీవల కాలుకు గాయమై హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శ్రీనివాస్‌గౌడ్‌ను గురువారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డితో పాటు పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లేశం, కనకయ్య పరామర్శించారు.

## 27న రజతోత్సవ మహాసభ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఈ నెల 27 న వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎంఎల్‌వి పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆరెస్ నాయకుల ఆధ్వర్యంలో రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాసభకు భారీ సంఖ్యలో నాయకులు ప్రజలు కదలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్,మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న,సీనియర్ నాయకులు ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** బిఆర్ఎస్ నాయకులు దాసరి మధు కూతురు చిన్నారి ఐశ్వర్య శారీ ఫంక్షన్ గురువారం జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట కరుణాకర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, వెంకటేష్, సోమనర్సయ్య, యాకయ్య, తదితరులున్నారు.

## వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో గురువారం శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అభయాంజనేయ స్వామి ఆలయంలో పుణ్యా వచనం, గణపతి హోమం, అభిషేకకార్యక్రమాలతో పాటుశ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామనికళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. కా ర్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు.

## దుకాణదారులు వాణిజ్య లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** కాణదారులు వాణిజ్య లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం జనగామ మున్సిపాలిటి పరిధిలోని పలు దుకాణాలను జేసి పింకేష్ కుమార్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహేంద్ర షోరూంను పర్యవేక్షించి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఈ తనిఖీలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి:టిఎస్‌యుటిఎఫ్




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు కోరారు. కాశ్మీర్ దాడిలో మృతిచెందిన వారికి సంతాపంగా టిఎస్ యు టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెహ్రూపార్క్ నుండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణ, కనకయ్య, ఆగయ్య, రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, ఉప్పలయ్య,నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు

### దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత

### కోటగుళ్లలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 43 సెక్షన్ కింద కోట గుళ్ళు దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్వహణ పూర్తిగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని ఇందులో తమకు ఎలాంటి ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, డిడిఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్, జిల్లా కోశాధికారి సాంబశివుడు, అర్చకులు గురు మూర్తి, చంద్రశేఖర్, రాజు, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్క ఇల్లు మంజూరు:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కొడకండ్ల:** అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు మంజూరుచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల పార్టి అధ్యక్షులు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతి ఆధ్వర్యంలో హైధరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటి సభ్యులు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు, అధ్యక్షులు అందరు పేద ప్రజలకు సహకరించి ఇంటి నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఇల్లు లేకుండా స్థలం ఉండి కట్టుకోవాలని ఆలోచన కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామానికి సరిపడా ఇండ్లను మంజూరు చేయించి ప్రతి ఒక్కరికి ఐదేళ్లలో ఇల్లు మంజూరు చేయించి నిర్మాణం చేయించే బాధ్యత తనదేనన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చగలిగే ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలుగుల గడ్డ తండా అధ్యక్షులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు జీతాల్లేక జీవనోపాధికి గండం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖాలాషాపూర్ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పంచాయతి సిబ్బందికి గత మూడు, నాలుగు నెలలుగా జీతాలు అందక కుటుంబాలను పోషించుకోలేక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో మురుగు తొలగింపు, చెత్త తరలింపు చేస్తూ నిరంతరం గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పంచాయితి కార్మికులకు తమ కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేధన వ్యక్తం చేశారు. వేతనాలు సమయానికి రాకపోవడంతో పంచాయితి కార్మికులు కుటుంబ పోషణ కోసం అప్పులు చేసి మరీ కుటుంబాలను పోషిస్తూ అప్పుల బారిన పడుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే అధికారులు స్పందించి నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయితి కార్మికుల వేతనాలు తక్షణం చెల్లించాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురై ఎద్దు మృతి



**ప్రజాపక్షం/రేగొండ:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దంపల్లిలో గురువారం చోటుచేసుకుంది. పెద్దంపల్లి గ్రామానికి చెందిన పసుల శంకరయ్య తోట వద్దకు ఎడ్ల బండిని తోలుకొని వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఎడ్లను చేనులో వదిలే వ్యవసాయ పనులు చేసుకుంటుండగా కాలువ కట్టకు ఉన్న 11 కేవి ట్రాన్స్ఫార్మర్ వద్దకు ఎద్దు వెళ్ళింది. ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో విద్యుత్ వైర్లు తాకి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువ గల ఎద్దు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కిందికి ఉన్న కంచలేని 11 కెవి ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మతులు చేసి పైకి అమర్చాలని పలుమార్లు రైతులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మృతి చెందిన ఎద్దుకు నష్టపరిహారం చెల్లించి రైతుకు న్యాయం చేయాలని, కిందికి ఉన్న ట్రాన్స్ఫార్మర్‌కు మరమ్మతులు చేసి పైకి అమర్చాలని, చుట్టూ కంచవేయాలని రైతులు కోరుతున్నారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/కొండపాక;** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మాజీ ఎన్ఆర్ఐజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ అన్నారు.గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన ముక్కని పోచవ్వకు రూ.55,000, గంగాధరి జగన్‌కు రూ.6,500 మంజురైనా సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా తమకు చెక్కులు అందించడంలో కృషి చేసిన ముఖ్యమంత్రికి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, మాజీ మంత్రి హరీష్ రావుకి, ఎమ్మెల్సీ యాదవరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/కొండపాక:** మతిస్థిమితంలేని మహిళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాక మండలం సిరసనగండ్లలో గురువారం చోటుచేసుకుంది త్రీ టౌన్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం సిరసనగండ్ల గ్రామానికి చెందిన చెంది లక్ష్మీ వయస్సు 56 అనే మహిళ కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేకుండా అనారోగ్యంతో భాదపడుతుందని కొద్దిరోజులకు చనిపోతానని బెదిరించేది గురువారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రానందుకు కుటుంబ సభ్యులు వెతుకుచుండగా వారి వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకొని కనబడింది.వెంటనే ఆమెను కిందికి దింపి సిద్దిపేట ఆసుపత్రి తరలించగా గమనించిన డాక్టర్లు అప్పటికే ఆమె మృతి చెందిందని తెలిపారు.మృతురాలి కొడుకు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నటుసిఐ విద్యాసాగర్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలలోనే గిట్టుబాటు ధర

### రైతులు దళారుల చేతుల మోసపోవద్దు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్దారం, న్యూ లంబాడి తండా, కమలాపూర్ గ్రామాలల్లో పర్యటించారు. ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వివిధ గ్రామాల్లో గన్నీ సంచుల కొరత ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సాయంత్రం కల్లా సమస్యను పరిష్కరించాలని సివిల్ సప్లై డీఎం ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్టిఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, ముద్ధ మల్ల భార్గవ్, మాజీ సర్పంచ్ తోట సంతోష్, రంజిత్, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ అమలు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణి పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేయడం విప్లవాత్మకమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రేగడి తండాలో ఉన్న బియ్యం లబ్దిదారు భూక్య కిషన్ నాయక్ ఇంట్లో సన్నబియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఏబీ తండాలో మార్చి 16న సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీతో 80శాతానికి పైగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సన్నబియ్యం పంపిణి పథకం పేదవాని ఆత్మగౌరవ పథకమన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరయిన లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మార్కెట్ చైర్మన్ లావణ్యరెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, నాయకులు , మార్కెట్ డైరక్టర్ సురేష్‌బాబు, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ట్రాక్టర్ దొంగ అరెస్ట్

**ప్రజాపక్షం/కొండపాక:** పలు జిల్లాలో ట్రాక్టర్, ట్రాలీలు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను త్రీ టౌన్ పోలీసులు గురువారం పట్టుకుని అరెస్టు చేశారు.ఇందుకు సంబంధించిన వివరాలను సిద్దిపేట ఏసిపి మధు వెల్లడించారు.కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం ఇసాన్‌నగర్ గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తి పలు జిల్లాలో ట్రాక్టర్ ట్రాలీలు దొంగతనాలకు పాల్పడుతున్నాడు.కొండపాక మండలం దోమలోనిపల్లి గ్రామానికి చెందిన దోమల మల్లయ్య అనే రైతు తను కౌలుకు తీసుకున్న లక్కిరెడ్డి శ్రీధర్‌రెడ్డి బావి వద్ద ఈనెల 20న ట్రాక్టర్ ట్రాలీ పెట్టి ఇంటికి వెళ్ళిపోయి మరుసటి రోజు వచ్చి చూడగా ఎక్కడ కనబడకపోవడంతో ఆయన త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని, కేసు నమోదు చేసుకున్న త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్రీటౌన్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, కానిస్టేబుళ్లు బాబు, శ్రీనివాస్‌లను ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి నిందుతుని ఆచూకి గురించి వెతుకుచుండగా గురువారం కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలోని సేలంపు గ్రామ శివారులో ట్రాక్టర్ ఇంజన్‌తో సహ ఉండగా పట్టుకున్నారు.ఆయనను విచారించగా దోమలోనిపల్లి గ్రామ శివారులో దొంగిలించిన ట్రాక్టర్ ట్రాలీతో పాటు ఫిబ్రవరి నెలలో రాంపల్లి గ్రామ శివారులో దొంగిలించిన జాన్ డీర్ ట్రాక్టర్ ఇంజన్, ట్రాక్టర్ ట్రాలీని దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని అన్నారు.డాక్టర్ చోరి చేసిన నేరస్తుడు గతంలో చేసిన దొంగతనాలను ఆయన వివరించారు.నేరస్తుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబ పోషణ భారంతో సరిగా పని చేయక దోమకొండ, తన గ్రామానికి సమీప గ్రామాలలో దొంగతనాలు చేస్తే పోలీస్ వారు నిఘా ఉండడంతో దూర ప్రాంతాలను ఎంచుకొని, దొంగతనం చేసిన వాహనాలకు నెంబర్ ప్లేట్స్‌కు రంగులు వేస్తాడని అన్నారు.అనంతరం చాకచక్యంగా టెక్నాలజీతో పై నేరస్తుని పట్టుకొని అరెస్టు చేసిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బంది, తిరుపతి రెడ్డి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ బాబు, శ్రీనివాస్‌లను సిద్దిపేట ఏసీపీ మధు అభినందించారు.

## పహల్గాం దాడికి నిరసనగా ర్యాలీలు




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** కాశ్మీర్‌లోని పహల్గాం దాడులకు నిరసనగా జనగామలో పలు సంఘాలు నిరసన ర్యాలీలు నిర్వహించాయి. ఐఎంఎ, టీఎస్‌యూటీఎఫ్‌తోపాటు లయన్స్‌క్లబ్, ఆవోపా, తదితర సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులు ప్రదర్శించి శాంతి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. బాలాజి, సీనియర్ వైద్యులు డా. రాజమౌళి, శ్రీకాంత్, స్వప్న, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ వ్యతిరేక ంనివాదానాలు

### ఉగ్రవాదులను కాల్చి చంపాలి



**ప్రజాపక్షం/రేగోడు:** కాశ్మీర్ పహు యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీజెడ్పిసి యాదగిరి అన్నారు గురువారం విలేకరులతో మాట్టాడుతూ యాత్రికుల పై చేసాన ఉగ్ర వాదులు దాడికి పాల్పడ్డ దుండగులను ఉరితీయాలని డిమాండ్ చేశారు కాగా గురువారం రేగోడు లో గాంధీ చౌక్ వద్ద కొవ్వొత్తులతో నిరసనలు చేసి పాకిస్తాన్ డౌడౌ అంటు నివాదానాలు చేశారు యువజన సంఘాల అధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులతో కలిసి ఉగ్ర దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసనలు చేసి ర్యాలీ నిర్వహించారు ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కలగాలని మౌనం పాటించారు గాయలు ఆయావారికి మెరుగైన వైద్యం అందిచాలని త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు ఈకార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు అయా ఆయా పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

### ఎంఇఒ వీరాంజనేయులు

**ప్రజాపక్షం/ మద్దూర :** విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలని ఎంఈఓ వీరాంజనేయులు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా దుల్మిట్ట మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయంలో వార్షికోత్సవంలో ఎంఇఒ వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు వేసవిలో రెండు గంటల పాటు విద్యకు కేటాయించాలన్నారు. వేసవిలో విద్యార్థిని, విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సిద్దిపేట జిల్లాలోనే సిద్దార్థ విద్యాలయం దినదిన అభివృద్ధి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం శంకర్‌రెడ్డి, అజ్ఞాన బృందంతో అతిథులను ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం గూడ శంకర్‌రెడ్డి, కరస్పాండెంట్ అనిత, అక్బర్ అలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేదారినాథ్‌కు సరుకుల లారీని ప్రారంభించనున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట కేదారినాద్ అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో కేదారినాథ్‌లో భక్తులకు దక్షిణాది రుచులను అందించటంతో పాటు..ఇతర సహాయ సహకారాలు అందేస్తున్నట్లు కేదారినాథ్ అన్నదాన సేవాసమితి అధ్యక్షులు చీకోటి మధుసూదన్, ప్రధానక కార్యదర్శి అయిత రత్నాకర్‌లు వెల్లడించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో దాసంజనేయ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మే 2నుండి కేదారినాథ్ యాత్ర ప్రారంభమై రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. గత ఐదేండ్లుగా అక్కడకు వచ్చే భక్తులకు ఉదయం అల్పహారం, మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్, టి, రాత్రి భోజనం అందచేస్తున్నట్లు తెలిపారు. అందరికి కొందరికి ఉండేందుకు వసతిని సైతం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు తాము చేపట్టిన అన్నదానంకు సంతృప్తి చేసి సిద్దిపేటవాసులను ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానాన్ని కొనసాగిస్తున్నట్ల తెలిపారు. భవిష్యత్తులో సైతం అన్నదానం కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈనెల 25న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట నుండి కేదారినాథ్ అన్నదాన సరుకులతో కూడిన లారీలను పంపించనున్నట్లు తెలిపారు. శరబేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, శివ కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపి రఘునంన్‌రావు, ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంఎల్‌సి ఫారుక్‌హుస్సేన్. మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సులు హాజరై జెండా ఊపి సరుకుల లారీని కేదారినాథ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అన్నదాన సమితి ప్రతినిధులు శరభయ్య, మాంకాల నవీన్. కాశీనాథ్, గంజి రాములు, రాజేంద్ర ప్రసాద్, 'శ్రీనివాస్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రత్యేక క్రైమ్ చేసేందుకు ప్రతిపక్ష పార్టీల కుట్ర

* రాహుల్‌గాంధీపై ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు
* మదరసాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి:ఎంపి రఘునందన్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** దేశంలో ప్రత్యేకమైన క్రైమ్ చేసేందుకు ప్రతిపక్షపార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని స్పందిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎంపి రఘునందన్‌రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ ఎప్పుడైతే అమెరికా లాంటి విదేశ పర్యటనకు వెళ్లితే దేశంలో హింసనను ప్రజ్వలింప చేసేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. అమెరికా ఉపాధ్యక్షుడు దేశంలో పర్యటిస్తున్న సమయంలో దేశంలో శాంతిలేదని చెప్పేందుకు ఓ ప్రయత్నం జరిగిందని తీవ్రమైన ఆరోపణలు చేశారు. గురువారం సిద్దిపేట బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ మీ ప్రధాని నరేంద్రమోదీకి చెప్పండి అని 27 మంది అమాయకులపై ముష్కరులు దాడికి పాల్పడితే నోరు మెదపని పార్టీలు, సుడో మేదావుల గురించిన హిందూ సమాజం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో రాముడు, కృష్ణుడు, బొమ్మలు, భగవద్గీత ప్రస్తావన ఉంటాయని తెల్వని ముర్ఖులు రాజ్యాంగ పుస్తకం పట్టుకొని దేశంలో హింసను ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సమాజంపై జరుగుతున్న దాడి విషయంపై కమలహాసన్, ఉదయనిధి, మారన్, స్టాలిన్, ప్రకాశ్‌రాజ్ లాంటి సుడో మేధావులు ఎందుకు ఖండించటం లేదని సూటిగా ప్రశ్నించారు. ఈ సుడో మేధావులను సోషల్ బైకాట్ చేయాలని డిమాండ్ చేశారు.హిందూ సమాజంపై జరుగుతున్న దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే ముష్కరుల ఆట కట్టిస్తామని వెల్లడించారు.భారతదేశాన్ని మత ప్రాతిపదికన విభజించాల్సి వస్తే చివరి ముస్లీం వరకు పాకిస్తాన్‌కు పంపించాల్సిందే అని బిఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారన్నారు.

*** మదరసాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

మదరసాల్లో ఎవరు ఉంటున్నారని ? వేరే రా ష్ట్రాల పిల్లలు ఇక్కడ మదరసాల ఎందుకు తీసుకువస్తున్నారని ? వారి కుటుంబ నేపథ్యం ఏంటి ? తదితర విషయాలపై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అల్లకల్లో వాతావరణం నెలకొంటుందన్నారు. హిందూ సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు వంగ రాంచంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు

పోషన్ పక్వాడా బేబీ బచావో బేబీ పడావో



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంలో గురువారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి,అధ్యక్షతన పోషన్ పక్వడా,బేటీ బచావో భేటీ పడవో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, తహసిల్దార్ రమ్యశ్రీ, ఐసిడిసి సూపర్వైజర్ స్వరూప, హాజరై జ్యోతి ప్రజ్వాలన చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకహారం వలన కలిగే లాభాలు ఆడపిల్లల పైన జరిగే అఘాయిత్యాల, బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలకు పోషకాహారం బాలామృతం వంటి బలమైన ఆహార పదార్థాలను అందించి అంగన్వాడి సెంటర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. త్రిబుల్ ఎ మాదిరిగా అంగన్వాడి,ఆశవర్కర్, ఏఎన్ఎంలు, ప్రతిరోజు మహిళలకు అంగన్వాడి పిల్లలకు అనేక సేవలను అందించి ముందు వరుసలో ఉంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనంతరం,శ్రీమంతాలు, అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమానికి వచ్చిన అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నాట్య ప్రదర్శన ఆకర్షించింది.మండలంలో ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపికైన నందగోకుల్ జ్యోతిని అభినందించి మెమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, ఎంపీఓ ప్రవీణ్, చేగుంట సిడిపిఓ షైనీ, భారతి, జిల్లా కోఆర్డినేటర్ సంతోష్, కార్యదర్శులు ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని చండి గ్రామంలో లోతాన్ చెరువులో నుండి గత మూడు రోజులుగా అక్రమంగా జెసిబి తో ట్రాక్టర్లల్లో మట్టిని తరలిస్తున్నారు.గెస్ట్‌హౌస్‌లకు ల్యాండ్ డెవలపింగ్ మట్టిని తవ్వుతూ ప్రమాదకరమైన గుంతలు తీస్తూ వందల ట్రిప్పులలో మట్టిని తరలిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేక పశువులు మనుషులు చెరువులో పెద్ద గుంతలలో పడి చనిపోయారు. ప్రమాదకరంగా గుంతలు తీయడంతో వర్షాకాలం జెసిబి తీసిన గుంతలలో పడి మృత్యువాత పడిన సంఘటనలు ఎన్ని ఉన్నాయి అయినా అధికారులు మాత్రం మట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు మాత్రం తీసుకోవడం లేదని చుట్టుపక్కల ఉన్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇరిగేషన్ ఏఈ సునీతను వివరణ కోరగా ఇలాంటి అనుమతులు లేవని చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**జమ్ము కాశ్మీర్ లోని పహల్గం సమీపంలో మొన్న జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్యని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా నాయకులు, అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం, క్షమించరాని నేరమని ఈ దాడుల్లో 28 మంది పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దాడికి పాల్పడిన మతోన్మాద, మతచందస్సా ఉగ్ర సంస్థల్ని భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి దాడులు దేశంలో ఏడాదికి ఒకటి రెండు జరిగేవని. బిజెపి అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల తర్వాత అమాయకులపై ఎక్కడ ఉగ్రదాడులు జరగలేదని ఇది మొదటిసారి కావడం విచారకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని, ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను తగిన శాస్త్ర తప్పదని ప్రతిపక్ష పార్టీలు, దేశం కోసం ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి




**ప్రజాపక్షం/టేకుమట్ల:**దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ్ధవారం మండలంలోని అమ్మ గార్డెన్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,ఇతర అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వే యర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12102020 నుండి 10112020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం సన్న చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డిఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ప్రకారం భూ హక్కులు జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎలక్ట్రానిక్స్‌కు ముగ్గురు గీతం విద్యార్థుల ఎంపిక

ఫిక్స్‌డ్ టర్మ్ ఇంజనీర్స్ ( ఈ -II గ్రేడ్) పదవులకు ఎంపిక

  

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదు విద్యార్థులు మరో ఘనత సాధించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈసీఈ విభాగం చివరి ఏడాది విద్యార్థులు ముగ్గురు ప్రాంగణ నియామకాలలో రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) కు ఎంపికైనట్టు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. భట్టు సాయిశ్రీజ ,గాయత్రి రచన త్రిపుర ,కక్కిరేణి మణికంఠ ఐదు సంవత్సరాల పదవీ కాలానికి ఫిక్స్ డ్ టర్మ్ ఇంజనీర్స్ (ఈ II గ్రేడ్ ) గా ఎంపికైనట్లు తెలియజేశారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బీఈ ఎల్ నిర్వహించిన రాత పరీక్ష వ్యక్తి గత ఇంటర్వ్యూల వంటి కఠినమైన ప్రాంగణ నియామక ప్రక్రియ ద్వారా ఆ ముగ్గురిని ఎంపిక చేశారన్నారు. ఈ సమాచారాన్ని అధికారికంగా బీఈఎల్ మేనేజర్ (హెచ్ ఆర్ ) సభ్య కార్యదర్శి ఏప్రిల్ 23న అధికారిక లేఖ ద్వారా గీతం హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) తెలియజేశారన్నారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన విద్యార్థులను గీతం నాయకత్వం హృదయపూర్వకంగా అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొపెసర్ డీఎస్‌రావు స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొ ఫెసర్ వీఆర్ శాస్త్రి సీజీసీ డైరెక్టర్ కె. మమతా రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ టీ లోకేష్ ఈఈసీఈ విభాగాదిపతి ప్రొపెసర్ టీ. మాదవి, తదితరులు వారిని అభినందించినట్టు తెలిపారు. ఈ మైలు రాయ గీతం విద్యా నైపుణ్యం పట్ల నిబద్ధతను ఆసాదారణమైన కెరీర్, అవకాశాలతో విద్యార్థులను శక్తివంతం చేయడమే గాక పరిశ్రమతో ఉన్న దాని బలమైన అనుబంధాన్ని కూడ వెల్లడిస్తోందన్నారు.

## పేట శ్రీపద్మనాభ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం

**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఇంటర్ డిగ్రీ పిజి ఇలా పై చదువులు పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులు ఎందరో నిరుద్యోగులతో భాదపడుతున్న తరుణంలో కంపెనీ వారిని సంప్రదించి గురువారం రోజు కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో అనేక మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. వారి చదవుకు తగినటు వంటి ఉద్యోగం పదుల సంఖ్యలో సెలెక్ట అయ్యారు. ఈ ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగం సాదించినటు వంటి నిరుద్యోగ విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. తదుపరి జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొనటువంటి కంపెనీ వారికి కళాశాల యాజమాన్యం తరపున శాలువాతో సన్మానం చేసి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలఆద్యాపకులు అరవిందరావు, నర్సింలు, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, రవీందర్, మహేష్, సౌజన్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రిలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల కరెస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. మందమర్రి పరిసర ప్రాంతాల సింగరేణి ఉద్యోగుల పిల్లలు, భూనిర్వాసిత ప్రాంతాల ప్రజల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాల కోసం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాఠశాలకు నేరుగా వచ్చి గానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం 9849215692 నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## పాస్టర్ రమేష్‌ను పరామర్శించిన సిపిఐ



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జిల్లా పాస్టర్ కర్క రమేష్ తండ్రి రాములు పొలంలో పని చేస్తూ వడదెబ్బతో ఇటీవల మృతి చెందగా గురువారం ధర్పల్లి మండలం వాడీ గ్రామంలోని రమేష్ స్వగృహంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, చక్రపాణి, రఘురాం, రాజకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.

## కెకె ఒసిపి ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలో వివక్ష



**ప్రజాపక్షం/ మందమర్రి :** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని కెకె ఒసిపి గనిలో పనిచేస్తున్న క్వార్టర్లు లేని ఉద్యోగులకు మందమర్రి ఏరియాలోని ఇతర గనుల మాదిరిగా 10 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గురువారం కెకె ఒసిపి ఉద్యోగులు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కెకె ఒసిపి గనిలో పనిచేస్తున్నప్పటికీ, క్వార్టర్లు పొందని ఉద్యోగుకలు మందమర్రి ఏరియాలోని ఇతర గనులలో చెల్లిస్తున్న విధంగా 10 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వడం లేదని, మందమర్రి ఏరియాలో ఎక్సెస్ క్వార్టర్లు ఉన్నాయని చెబుతూ కేవలం కెకె ఒసిపి కార్మికులకు మాత్రమే హెచ్‌ఆర్‌ఏ నిరాకరిస్తున్నారని తెలిపారు. మందమర్రి ఏరియాలో కెకె ఒసిపి మినహా మునిసిపాలిటీ పరిధిలోని ఇతర గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఎక్సెస్ క్వార్టర్లు ఉన్నాయని చూపించి వారికి హెచ్‌ఆర్‌ఏ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ప్రస్తుతం కెకె ఒసిపి కార్యాలయం ఉన్న స్థలంలో గతంలో కెకె 2 గని కార్యాలయం ఉండేదని, ఆ సమయంలో కెకె 2 గనిలో పనిచేసిన ఉద్యోగులకు కూడా 10 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించారని వివరించారు. జూన్ 2016లో సైతం కెకె గని 2 ఉద్యోగులకు 10 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించడం జరిగిందని, అదే విధంగా మందమర్రి మున్సిపాలిటీలని ఇతర గనులలో చెల్లిస్తున్న విధంగానే తమకు కూడా 10 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించేలా చూడాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**ప్రజాపక్షం/కాసిపేట :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్దర్ అలీ, కార్యాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు. 1993 ఏప్రిల్ 24 నుంచి ఈ చట్టం అమల్లోకి రావడంతో ఏటా ఈ రోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయికి చేరవ చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ షేక్ సప్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో అధ్యాపక బృందం చెలగాటం

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీటు దొరకాలంటే ఎన్నో ప్రయత్నాలు చేస్తే గాని దొరకని పరిస్థితి నుంచి ప్రస్తుతం జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఉర్దూ మీడియంలో 69 మంది విద్యార్థులకు గాను 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవగా, ఇంగ్లీష్ మీడియంలో 27 మందికి 13 మంది ఉత్తీర్ణులవగా, తెలుగు మీడియంలో 59 మందికి కేవలం 9 మంది విద్యార్థులే ఉత్తీర్ణులు కావడం గమనార్హం. ద్వితీయ సంవత్సరంలో ఉర్దూ మీడియంలో 63 మంది విద్యార్థులకు గాను 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాగా, ఇంగ్లీష్ మీడియంలో 27 మంది విద్యార్థులకు గాను ముగ్గురే పాసవ్వగా, తెలుగు మీడియంలో 17 మంది విద్యార్థులకు గాను కేవలం 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్టు ఫలితాలు రావడంతో బాన్సువాడ చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు వెనుకంజ వేస్తున్నారు.

**ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే క్రెడిట్ అంతా నాయకులకు, అధ్యాపకులకు...**

ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే అధ్యాపకుల కృషితో పాటు స్థానిక రాజకీయ నాయకుల కృషితోనే కళాశాలకు ఉత్తమ ఫలితాలు రావడం జరిగిందని చెప్పుకునే నాయకులు అధ్యాపకులు ఒకసారి జూనియర్ కళాశాల ఫలితాలపై చర్చ చేయాల్సి ఉంది. కళాశాలలో బోధన సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ విద్యార్థులను సరైన పద్ధతిలో బోధన అందించకపోవడం వల్లే ఫలితాలు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత కళాశాల అధ్యాపకులు, కళాశాల కమిటీ బృందం సభ్యులు కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలపై చర్చ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులను మరింత రాణించేందుకు కృషిచేయాలని విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేత



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియాలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్వాలిడేషన్ కింద అర్హత సాధించిన ఒక డిపెండెంట్‌కు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు కారుణ్య నియామకాల ద్వారా 1973 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని వేళలు భిన్నంగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కాబట్టి కష్టపడి పని చేసి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏఐటియూసి జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి. రమణ, అధికారుల సంఘం అధ్యక్షులు కె. రవి పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి నిత్యం ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడతాడని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకుడు వినయ్ రెడ్డికి, అతని బృందానికి అలవాటుగా మారిందని, ఇకనుండి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసినా గెలవని అభ్యర్థి వినయ్ రెడ్డి అని రాకేష్ రెడ్డి కేవలం తన వ్యక్తిత్వంతో మూడు నెలల్లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర నాయకుడు అయ్యాడని, ఇంటిగ్రేట్ స్కూలు మంజూరు విషయంలో రాకేష్ రెడ్డి చొరవతోనే ఆర్మూర్‌కు మంజూరైందని, సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారని అది గుర్తు చేసుకోవాలని ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాలెపు రాజు అన్నారు. ఎమ్మెల్యేగా పైడి రాకేష్ రెడ్డి నిత్యం ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటుంది అని ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అడిగితే నిధులు ఇచ్చామని స్వయాన మంత్రి లేఖ ద్వారా చెప్పడంతో తెలుస్తోంది. ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రస్తుతమున్న కాంగ్రెస్ నాయకులు గతంలో జీవన్‌రెడ్డి దగ్గర ఉన్న నాయకులు మాత్రమే అని, జీవన్‌రెడ్డి, వినయ్ రెడ్డి ఒక్కటే అనడానికి ఇది నిదర్శనమని, వినయ్ రెడ్డి కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేదని, రాజకీయంగా వినయ్ రెడ్డికి భవిష్యత్తు లేదని తన చుట్టు ఉన్న నాయకులు వాపోతున్నారని బిజెపి నాయకులు అన్నారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు మినీ టీచర్స్ కు మే నెల అంతా సెలవులు ఇవ్వాలి,ప్రభుత్వ పాఠశాలకు ఏ విధంగా సెలవు ఇచ్చారో అదే విధంగా అంగన్వాడీ స్కూల్లో సెలవులు ఇవ్వాలని ప్రభుత్వానికి పెద్ద పిల్ల లెక్కే సెలవులు ఉంటే 3 సంవత్సరాల లోపు ఉన్న అంగన్వాడీ స్కూల్‌కి వస్తున్న పిల్లలకు కూడా ఎండాకాలం మే నెల అంతా సెలవులు ఇవ్వాలి,అంగన్వాడీ హక్కుల సాధన కోసం అందరూ కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిద్దాం,అంగన్వాడీ కేంద్రాలను బలహీన పరచడం కోసమే పిఎం.శ్రీ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే ఈ పిఎం శ్రీ పథకం అన్నారు.ఐసిడిఎస్ వస్తున్న నిధులను దారిమళ్లించి పి.ఎం. శ్రీ కి ఖర్చు చేస్తున్నరన్నారు.జిఓ నెంబర్ 14ను వెంటనే రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీ కేంద్రాల ఖుషి ఫలితమే దేశంలో పౌష్టికాహార లోపం తగ్గుదల బాలింతల జబ్బుల నివారణ పోలో నివారణ వంటి విషయాల్లో దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు.గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాలు ఆశేషమైన కృషి ఫలితంగా 15 రకాల జబ్బులు నివారించడంతో ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు.అంగన్వాడీ కేంద్రాలు బలహీన పరచడం వలన బలహీన వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే పూర్వ ప్రాథమిక విద్య కొనసాగిస్తున్నారని దీన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వారు కోరారు.నూతన విద్యా విధానం పేరుతోటి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వినాశకర విధానాలు ఐసిడిఎస్సు ప్రజలకు దూరం చేస్తున్నాయని ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఒకే యాప్ ను అమలు చేయాలి మినీ టీచర్స్ కు పెండింగ్ లో ఉన్న 11 నెల వేతనం విడుదల చేయాలి పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.ఉద్యోగ భద్రత లేక అంగన్వాడీ కేంద్రాల్లో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయని,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన గుడ్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని వారు కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో పక్కా భవనాలు మరుగుదొడ్ల సౌకర్యం బీరువాలు లేక రికార్డులు భద్రపరచుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని బల్లాలు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని వారు కోరారు.సెక్టార్ ప్రాజెక్టు పోషకాహార మీటింగులు బిఎల్ఓల డ్యూటీలు వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారు కావున వారికి ఇతర పథకాలు సర్వే డ్యూటీలు వెయ్యొద్దన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు మే నెల సెల సెలవులు ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సి.ఐ.టియు) జిల్లా ఉపాధ్యక్షుడు దేవిక,లావణ్య,రేష్మ,జిల్లా సహాయ కార్యదర్శిలు రమ్య,భాగ్య జిల్లా నాయకులు పుష్పలత కవిత,మీనాక్షి,నర్సమ్మ,తదితరులు పాల్గొన్నారు.